
ముద్దం శేషమ్మను పరామర్శిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

బీఆర్ఎస్ నాయకుడి కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

ఆత్మకూర్.ఎస్, ఆగస్టు 18 : మండలంలోని కందగట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ముద్దం మధుసూదన్‌రెడ్డి తల్లి ముద్దం శేషమ్మ అనారోగ్యం బారిన పడడంతో ఆదివారం మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి శేషమ్మ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, నాయకులు కొణతం సత్యనారాయణరెడ్డి, మర్ల చంద్రారెడ్డి, తూడి నరసింహారావు ఉన్నారు.

పోలీస్ అమరులకు నివాళి

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 18 : 2006లో మండల పోలీస్‌స్టేషన్‌పై మావోయిస్టులు జరిపిన దాడిలో ఎస్ఐ చాంద్‌పాషా, ఏఎస్ఐ మోహినొద్దీన్, హోంగార్డు లింగయ్య మృతి చెందారు. ఘటన జరిగి ఆదివారానికి 18ఏండ్లు నిండడంతో స్టేషన్‌లో వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఐ కృష్ణయ్య, ఏఎస్ఐ సైదులు, హెడ్ కానిస్టేబుల్ యాకుబ్‌ఖాన్, సిబ్బంది రాంచందర్, నరేందర్, హుస్సేన్, శ్రీను, లింగం, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్ఐ శ్రీనివాస్‌కు సన్మానం

ఏఎస్ఐ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న నాయకులు

చౌటుప్పల్, ఆగస్టు 18 : 78వ స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్న చౌటుప్పల్ ట్రాఫిక్ ఏఎస్ఐ కాట్రగడ్డ శ్రీనివాస్‌ను స్థానిక నాయకులు ఆదివారం సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఊడుగు మల్లేశం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, అన్నమోని గోవిందరాజు, వెంకటేశం, భాస్కరాచారి పాల్గొన్నారు.

ప్రశాంతంగా పద్మశాలి సంఘం ఎన్నికలు

పోచంపల్లిలో ఓటు వేస్తున్న చేనేత నాయకుడు

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 18 : తెలంగాణ పద్మశాలి సంఘం ఎన్నికలు ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా జరిగాయి. ఈ క్రమంలో పట్టణంలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. ఈ ఎన్నికల్లో సంఘం రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం బూర మల్లేశం, వల్లకాటి రాజకుమార్ పోటీ పడుతున్నారు. ఉదయం 7నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగగా.. భూదాన్ పోచంపల్లిలో మొత్తం 248 ఓట్లకు గానూ 109 ఓట్లు పోలయ్యాయి.

గృహిణి ఆత్మహత్య

భువనగిరి కలెక్టరేట్, ఆగస్టు 18 : మండలంలోని వడాయిగూడెం గ్రామ సమీపంలోని సురేంద్రపురిలో మనస్థాపంతో ఓ గృహిణి ఆత్మహత్య చేసుకుంది. రూరల్ పోలీసుల వివరాల ప్రకారం.. సురేంద్రపురిలో నివాసముంటున్న మందుసూరి సతీశ్‌రాజు భార్య భార్గవి(22) ఇంట్లో కుమారుడు శివ రామరాజుకు అన్నం తినిపిస్తూ అల్లరి చేస్తున్నాడని కొట్టింది. దీంతో ఆమె మామ సత్యనారాయణ మందలించడంతో మనస్థాపానికి గురైన భార్గవి ఇంట్లోకి వెళ్లి ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తండ్రి కపిలవాయి శ్రీనివాసరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ వి.సంతోష్‌కుమార్ తెలిపారు.

ఫిట్స్‌తో వ్యక్తి మృతి

గుండాల, ఆగస్టు 18 : మండలంలోని నూనెగూడెం గ్రామంలో ఆదివారం ఫిట్స్‌తో ఓ వ్యక్తి మృతిచెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. నూనెగూడెం గ్రామానికి చెందిన తూనం మనోహర్ (30)కు భార్య, కుమార్తె ఉన్నారు. ఇంట్లో గొడవలతో కొద్ది రోజుల క్రితం భార్య సౌజన్య పుట్టింటికి వెళ్లింది. ఇంటివద్ద ఒక్కడే ఉంటున్న మనోహర్‌కు శుక్రవారం ఫిట్స్ రావడంతో మరణించాడు. మనోహర్ రెండు రోజులుగా కనిపించకపోవడంతో చుట్టుపక్కల వారు ఇంట్లో చూడగా మృతిచెంది ఉన్నాడు. వెంటనే గ్రామస్తులు పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడి భార్య సౌజన్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదులు తెలిపారు.

వైద్యం కోసం ఆర్థిక సాయం

మోత్కూరు, అగస్టు 18 : మోత్కూరు మున్సిపాలిటీకి చెందిన పోచం బాలాజీ వైద్యం కోసం అతని బాల్య స్నేహితులు ఆర్థిక సాయం అందజేశారు. బాలాజీ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నాచారం ఈఎస్ఐ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల కోసం బాలాజీ చిన్ననాటి స్నేహితులు సేకరించిన రూ.66వేలను ఆదివారం దవాఖానలో అతడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో రాపోలు సుదర్శన్, పసల విజయ, బద్దం శ్రీధర్‌రెడ్డి, పోచం శ్రీను, మెరుగు రాజశేఖర్, కిరణ్, ప్రసాద్, చందు, శ్రీను, అంజయ్య, ఉపేందర పాల్గొన్నారు.

బావిలో పడి ఎద్దు మృత్యువాత

అడ్డగూడూరు, ఆగస్టు 18 : మండలంలోని అజీంపేట గ్రామంలో ప్రమాదశవత్తు బావిలో పడి ఎద్దు మృతిచెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అజీంపేటకు చెందిన రైతు నోముల పిచ్చయ్య తమ పశువులను ఆదివారం మేతకు తోలుకెళ్తుండగా.. ఎద్దు కాలు జారి బావిలో పడి మృతి చెందింది. ఎద్దు మృతితో రూ.65వేల ఆస్తి నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

సర్వాయి పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

- ఎమ్మెల్యే మందుల సామేల్
- జిల్లా వ్యాప్తంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి


పాపన్న జయంతి ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి ఆగస్టు 18 : సర్వాయి పాపన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పాపన్నగౌడ్ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని పాపన్న చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సర్వాయి పాపన్న అని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నరేశ్, నాయకులు పాలకుర్తి రాజయ్య, పేరాల వీరేశ్, జమ్మిలాల్, జనార్దన్, కందుకూరి లక్ష్మయ్య, రాము, హఫీజ్, సుధాకర్, రాంప్రభు పాల్గొన్నారు.

- చివ్వెంల : మండల పరిధిలోని వట్టి ఖమ్మం పహాడ్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పబ్బు జానయ్యగౌడ్, కొండా వెంకన్న గౌడ్, పబ్బు సైదులు గౌడ్, పనస వెంకన్న, సైదులు గౌడ్, లక్ష్మయ్య, నాగరాజు, చిరంజీవి, అంజయ్య, నాగయ్య, భిక్షం, నారాయణ, సాలయ్య పాల్గొన్నారు.
- కోదాడ రూరల్ : మండలంలోని గణపవరం గ్రామంలోని వరవర రంగనాయక భాషా నిలయం గ్రంథాలయంలో సార్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథలయ చైర్మన్ వట్టికూటి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు పొట్ట కిరణ్, గ్రామ పెద్దలు పాపిశెట్టి సత్యం, కుంటిగొర్ల నాగభూషణం, భీముడు, కొండ నరసింహారావు, సురగాని నాగేంద్రబాబు పాల్గొన్నారు.
- నేరేడుచర్ల(గరిడేపల్లి) : గరిడేపల్లి మండలం కీతవారిగూడెంలో పాపన్న గౌడ్ చిత్రపటానికి కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మల సైదయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బొల్లేపల్లి శ్రీనివాస్, పెండెం ధనమూర్తి, అమరగాని సైదులు, గుండు రాంబాబు, వీరబాబు, సైదులు, నర్సయ్య, పురుశోత్తం, అంజయ్య, వీరాంజి పాల్గొన్నారు.
- కోదాడటౌన్ : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి గౌడ కులస్తులు, పట్టణ ప్రముఖులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్ గౌడ్, డీసీసీబీ జిల్లా డైరెక్టర్ కొండ సైదయ్య గౌడ్, న్యాయవాది ఉయ్యాల నరసయ్యగౌడ్, మరికంటి లక్ష్మణ్‌గౌడ్, వేద శ్రీ, వెంకటేశ్వర్లు గౌడ్, పొలంపల్లి వెంకటేశ్వర్లుగౌడ్, మండవ మధు, కొండా వెంకటేశ్వర్లుగౌడ్, కోసూరు బద్రి గౌడ్, నాయకులు పాల్గొన్నారు.
- మోతె : మండలంలోని రాఘవాపురం రాయపాడు గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బట్టిపల్లి నాగ మల్లయ్య, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజి బాబు, నాయకులు సోమగాని మల్లయ్య, దుశ్శర్ల సుమన్, బట్టిపల్లి పరుశురాములు, ప్రకాశం, కారింగుల జానయ్య, దుశ్శర్ల చంద్రయ్య, బూడిద ఎల్లయ్య, గోపగాని ఎంకన్న, బాల ఉపేందర్ పాల్గొన్నారు.
- తిరుమలగిరి(తుంగతుర్తి) : మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి గౌడ సంఘం అధ్యక్షుడు తునికి సాయిలు గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గుండగాని రాములుగౌడ్, వెంకటనారాయణగౌడ్, శ్రీనివాస్, తొట్ల సుధాకర్, గోపగాని రమేశ్, గడ్డం ఉప్పలయ్య, చిర్రా నరేశ్, వెంకన్న, ఓరుగంటి సత్యనారాయణ పాల్గొన్నారు.


గరిడేపల్లి మండలం కీతవారిగూడెంలో పానన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గౌడసంఘం నాయకులు

కోదాడటౌన్ : సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పట్టణ ప్రముఖులు


చివ్వెంల : సర్వాయిపాపన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

బీఆర్ఎస్ అనంతగిరి మండల అధ్యక్షుడిగా భూపాల్‌రెడ్డి

భూపాల్‌రెడ్డి

కోదాడటౌన్, ఆగస్టు 18 : బీఆర్ఎస్ పార్టీ అనంతగిరి మండలాధ్యక్షుడిగా చనుపల్లి గ్రామానికి చెందిన నల్ల భూపాల్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొల్లం మల్లయ్యయాదవ్ ఆదేశాల మేరకు ఆదివారం బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు సమావేశమై అధ్యక్షుడిగా భూపాల్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని మండలంలో బలోపేతం చేసేందుకు నిరంతరం కృషిచేస్తారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపర్చిన అభ్యర్థులు విజయం సాధించేలా అందరం కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. త్వరలోనే పూర్తి స్థాయిలో మండల కమిటీని ఎన్నుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు. పి. వీరయ్య, వెంపటి నాగమణి, భూక్య శ్రీనివాసరావు, భూక్యా బోస్, యాకూబ్, నేరెళ్ల సైదులుయాదవ్, ఏడుకొండలు, దుర్గాప్రసాద్, వెంకన్న, శ్రీరామ్, శివ, నాగరాజు, మహేశ్ పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలి

నాగారం, ఆగస్టు 18 : విద్యుత్ వినియోగదారులు విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించాలని ట్రాన్స్‌కో ఏఈ మహేంద్రకుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని వర్ధమానుకోట, ఫణిగిరి, నాగారం గ్రామాల్లో బిల్లులు బకాయి ఉన్న వారి ఇంటికి వెళ్లి బిల్లులు చెల్లించాలని సూచించారు. ఇంటి, వ్యవసాయ బిల్లులు బకాయి ఉన్న వారు వెంటనే చెల్లించాలని సూచించారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

పాలకవీడు, ఆగస్టు18 : మండలంలోని బెట్టెతండా గ్రామానికి చెందిన బండావత్ సైదులు(30) ఆదివారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. ఎస్ఐ లక్ష్మీనర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం.. బండావత్ సైదులు పొలం వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మ బ్రేకడౌన్ కావడంతో విద్యుత్ సరఫరా ఆగిపోయింది. దాంతో రైతే సయంగా బ్రేకర్ ఆన్‌చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. సైదులుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

'ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చాలి'

నూతనకల్, ఆగస్టు 18 : ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి చేర్చాలని ముదిరాజ్‌ల సంఘం జిల్లా నాయకుడు బోయిన మహేశ్ కోరారు. ఆదివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముదిరాజ్‌ల సంక్షేమానికి ఏటా రూ. వేయ్యి కోట్ల నిధులు కేటాయించాలని, 75 శాతం సబ్సిడీతో సంక్షేమ పథకాలు చేపట్టాలని కోరారు. 50 ఏండ్లు నిండిన మత్స్య కారులకు ఆసరా ఫించన్లు అందించాలని డిమాండ్ చేశారు. చెరువులో మునిగి మృతి చెందిన మత్స్య కార్మికులకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. సమావేశంలో సంఘం నాయకులు వీరస్వామి, వీరకృష్ణ, వెంకన్న, శ్రీనువాస్, యుగేంధర్, రాములు, చంద్రయ్య పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

బీజేపీ నాయకుడు రవికుమార్

నూతనకల్, ఆగస్టు 18 : ఎన్నికల సందర్భంలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రుణమాఫీ విషయంలో కొర్రీలు, కోతలు పెడుతూ నాటకాలాడుతుందని బీజేపీ జిల్లా నాయకుడు కాప రవికుమార్ విమర్శించారు. ఆదివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అరకొర మంది రైతులకు రుణమాఫీ చేసి కాంగ్రెస్ పార్టీ సంబురాలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసిందన్నారు.

వైద్యురాలిని హత్య చేసిన నిందితులను శిక్షించాలి

సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న డేవిడ్‌కుమార్

బొడ్రాయిబజార్, ఆగస్టు 18 : పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ డాక్టర్‌పై లైంగిక దాడి జరిపి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ప్రజా సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా మహిళలపై దాడులు పెరిగి పోయాయని, వాటిని అరికట్టడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. మహిళా ముఖ్యమంత్రిగా ఉన్న పశ్చిమ బెంగాల్‌లో ఇలాంటి ఘటన జరుగడం దారుణమన్నారు. ఇప్పటికైనా కఠినమైన చట్టాలు అమలు చేసి మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఇప్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, బొడ్డు శంకర్, అలుగుబెల్లి వెంకటరెడ్డి, వీరబోయిన రమేశ్, మందడి శ్రీధర్, శ్రవణ్ పాల్గొన్నారు.

స్నేహితుడికి చేయూత

రమేశ్‌కు ఆర్థిక సాయం చేస్తున్న స్నేహితులు

శాలిగౌరారం, ఆగస్టు 18: మండలంలోని శాలిలింగోటం గ్రామానికి చెందిన బండారు రమేశ్‌కు ఇటీవల బ్రెయిన్ సంబంధిత వ్యాధి రావడంతో దవాఖానలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. దాంతో రమేశ్‌తో పాటు చదువుకున్న 2000-01సంవత్సరంలో పదోతరగతి పూర్తి చేసిన విద్యార్థులు రమేశ్ అనారోగ్య గురించి విషయం తెలుసుకొని వాట్సప్ ద్వారా ఏకమయ్యారు. రూ.35 వేల పోగు చేసి ఆదివారం రమేశ్‌కు అందజేశారు. కార్యక్రమంలో పొన్నాల కరుణాకర్, శ్యామ్ సుందర్‌రెడ్డి, గౌస్, సత్యం, రమేశ్, వెంకన్న, భాగ్యలక్ష్మి, శోభ, నిర్మల ఉన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీ కొని యువకుడి మృతి

- సాగర్ వచ్చి వెళ్తుండగా ఘటన

పెద్దవూర,ఆగస్టు 18 : పెద్దవూర మండలంలోని పోట్టిగాని తండా సమీపంలోగుర్తు తెలియని వాహనం ఢీ కొని యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌లోని బహదూర్ పూరకు చెందిన మునిగల సంజయ్, గాద సందీప్ శనివారం నాగార్జున సాగర్‌కు వచ్చి రాత్రి 7గంటలకు హైదరాబాద్ కు స్కూటీపై తిరుగు ప్రయాణమయ్యారు. మండలంలో పోట్టెవాని తండా సమీపనంలోకి రాగానే మాల్లేపల్లి నుంచి సాగర్ వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్ లోని కామినేని హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ సంజయ్ కుమార్ ఆదివారం మృతి చెందాడు. సందీప్ చికిత్స పొందుతున్నాడు. మృతుడి మేనమామ మాడిశెట్టి నవీన్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

జూనియర్ డాక్టర్ హత్య నిందితులను శిక్షించాలని నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న మీనా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులు.

మిర్యాలగూడ, ఆగస్టు 18: కోలకత్తాలో జూనియర్ వైద్యురాలిపై లైంగికదాడి చేసి హత్య చేసిన నిందితులను వెంటనే శిక్షించాలని డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని మీనా మహిళ ఇంజినీరింగ్ కళాశాల, నర్సింగ్ కళాశాలల విద్యార్థినులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు రవినాయక్ మాట్లాడుతూ నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలన్నారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కార్యక్రమంలో గూడా నాగేంద్రప్రసాద్, పల్లా భిక్షం, వదూద్, నాగేశ్వర్‌రావు, సరిత, జ్యోతి, నాగమణి, స్వరూప, క్రాంతి, సుజాత పాల్గొన్నారు.

మరబోట్ల విషయంలో ఘర్షణ

- ఒకరిపై ఒకరు దాడులు
- పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన సమస్య

చందంపేట(నేరేడుగొమ్ము), ఆగస్టు 18: సాగర్ వెనుక జలాలు నిండడంతో మర బోట్లను నిలిపే విషయమై ఆదివారం నేరేడుగొమ్ము మండలంలోని వైజాక్ కాలనీ, బుగ్గతండా మత్స్యకార్మికులు ఘర్షణకు దిగారు. ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో వైజాగ్ కాలనీకి చెందిన ముగ్గురికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు జోక్యం చేసుకొని సర్దిచెప్పడంతో గొడవ సద్దుమణిగింది. ఇదిలా ఉంటే సాగర్ వెనుక జలాలు నిండుకుండలా మారడంతో పర్యాటకంగా ఈ ప్రాంతాన్ని సందర్శించేందుకు హైదరాబాద్, వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. మరబోట్ల వివాదం నేపథ్యంలో పోలీసులు ఇరువర్గాలతో సోమవారం చర్చించనున్నట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు.

పూజలు నిర్వహిస్తున్న భక్తులు

సూర్యదేవాయంలో మహా సౌర హోమం

అర్వపల్లి, ఆగస్టు 18 : మండలంలోని తిమ్మాపురం అఖండ జ్యోతి స్వరూప సూర్యనారాయణ క్షేత్రంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషాపద్మిని ఛాయా సమేత సూర్యనారాయణ స్వామికి అలంకరణ చేపట్టారు. మధ్యాహ్నం యజ్ఞశాలలో మహా సౌర హోమం నిర్వహించారు. కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు సౌర ఆరాధకుడు జనార్ధన్‌స్వామి, అర్చకులు రామశర్మ, వేణుగోపాలశర్మ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	చౌటుప్పల్ : 9182777638

అ'పూర్వ'సమ్మేళనం

శాలిగౌరారం : ఆకారంలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

కట్టంగూర్ :అయిటిపాముల ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

శాలిగౌరారం, ఆగస్టు18 : మండలంలోని ఆకారం జడ్పీ ఉన్నత పాఠశాలలో 2009-10 సంవత్సరంలో పదోతరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని తమ చిన్న నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు పాదాభివందనం చేసి శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని గురజాల ఉన్నత పాఠశాలలో 1995-96 సంవత్సరంలో పదోతరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు.

దేవరకొండ : పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

- చందంపేట(దేవరకొండ) : దేవరకొండ పట్టణంలోని విద్యోదయ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2003-04 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకొని, తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వనం చంద్రమౌళి, చంద్రకళ, కలీం, రామకృష్ణ, గంగాధర్, పూర్వ విద్యార్థులు చరణ్, జయకృష్ణ, ప్రవీణ్, ఇర్ఫాన్, గోగికార్ కిరణ్, వెంకటేశ్, రమేశ్, కలీం, కుమార్ కల్పన, స్వాతి, అశ్విని పాల్గొన్నారు.
- కట్టంగూర్ :మండలంలోని అయిటిపాముల ఉన్నత పాఠశాలలో 1996-97 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గుత్తా దామోదర్‌రెడ్డి, మిట్ట లక్ష్మారెడ్డి, సాంబయ్య, రామచంద్రారెడ్డి, జంగిడి యాదయ్యను పూర్వ విద్యార్థులు శాలువా, పూలమాలతో సన్మానించి మొమెంటోలను అందజేశారు. కార్యక్రమంలో ఇటికాల సురేందర్‌రెడ్డి, మేడి రామలింగయ్య, బొజ్జ సైదులు, కర్నాటి నవీన్‌కుమార్, పెద్ది రమేశ్, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, బోగరి నాగరాజు. దామోదర్, రాం బాబు, ఫాతీమా, రాజ్యలక్ష్మి, సాయిలక్ష్మి, మోహన్, రవి పాల్గొన్నారు.